VEGA JEWELLERS
దివిలోనైనా... భువిలోనైనా.. వేగ తోడుంటే
వివాహం వైభోగం అవుతుంది.
ఆంధ్రప్రదేశ్ | తెలంగాణ | USA
follow us vegajewellers


# కలం కౌంటర్
KALAM COUNTER TELUGU DAILY
తెలుగు దినపత్రిక

సంపుటి : 9 సంచిక : 297
పేజీలు : 4 వెల రూ.4/-

Circulated by : Krishna, Guntur, Prakasam, Nellore, West Godavari, Khammam, Hyderabad, Chittor
ఆదివారం 12 ఏప్రిల్ 2026


## నేడు మహాత్మా జ్యోతిరావ్ పూలే జయంతి : ప్రధాని, రాష్ట్రపతి నివాళులు



**న్యూఢిల్లీ,కలంకౌంటర్ :** నేడు సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిరావ్‌పూలే 200వ జయంతి. ఈ సందర్భంగా ప్రధాని మోడీ, రాష్ట్రపతి ద్రౌపది ముర్ములు నివాళులర్పించారు. శనివారం ఉదయం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని మోడీతో కలిసి పార్లమెంటు ప్రాంగణంలోని ప్రేరణా స్థల్ వద్ద మహాత్మా జ్యోతారావ్ పూలే విగ్రహానికి పుష్పాంజలి ఘటించారు. ఈ నివాళి కార్యక్రమంలో లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా, లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ, కేంద్ర మంత్రులు అర్జున్ రామ్ మేఘ్వాల్, జెపి నడ్డా, మాజీ రాజ్యసభ డిప్యూటీ ఛైర్మన్ హరివంశ్‌లు పాల్గొన్నారు. కాగా, ఈ సందర్భంగా 'సమానత్వం, న్యాయం, విద్య అనే ఆదర్శాలకు తన జీవితాన్ని అంకితం చేసిన దార్శనిక సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఆయనకు నివాళులర్పిస్తున్నాను. ఆయన మహిళలు, అణగారిన వర్గాల హక్కుల పరిరక్షణలో మార్గదర్శకుడు. అతని కృషి వల్ల, విద్య సాధికారతకు ఒక శక్తివంతమైన సాధనంగా మారింది. ఈ సంవత్సరం మనం ఆయన 200వ జయంతి ఉత్సవాలను ప్రారంభిస్తున్నాము. సామాజిక ప్రగతి సాధనలో ఆయన ఆలోచనలు ప్రతి ఒక్కరికీ మార్గదర్శకంగా నిలవాలని ఆశిస్తున్నాము' అని మోడీ సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్టు చేశారు.

## కార్యకర్తలతో చంద్రబాబు





**మంగళగిరి,కలంకౌంటర్ :** టీడీపీ కేంద్ర కార్యాలయంలో కార్యకర్తల శిక్షణా తరగతులకు హాజరైన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కాఫీ కబుర్లు కార్యక్రమంలో భాగంగా క్లస్టర్ ఇంఛార్జ్‌లతో సమావేశమైన టీడీపీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు రాజకీయాల్లో, పరిపాలనలో గత పరిణామాలు, ప్రస్తుత సంక్షేమం-అభివృద్ధి, భవిష్యత్ ప్రణాళికలను కార్యకర్తలకు వివరించిన ముఖ్యమంత్రి క్షేత్ర స్థాయిలో వివిధ పథకాలు, కార్యక్రమాల అమలు పైనా నేతలు, కార్యకర్తల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకున్న చంద్రబాబు సోలార్ రూఫ్ టాప్ వినియోగంపై కార్యకర్తల అభిప్రాయాలు తీసుకున్న ముఖ్యమంత్రి జరుగుతున్న పరిణామాలను... ప్రత్యర్థి పార్టీ దుర్మార్గాలను సామాన్య కార్యకర్తలైనా మెరుగ్గా విశ్లేషించేలా అవగాహన పెంచుకోవాలని సీఎం చంద్రబాబు దిశా నిర్దేశం స్వయంగా తామే సోలార్ రూఫ్ టాప్ వినియోగిస్తున్నామని... విద్యుత్ బిల్లుల భారం తగ్గిందని తెలిపిన పలువురు కార్యకర్తలు పార్టీ కార్యకర్తల ఆర్థిక బలోపేతానికి జు3 కార్యక్రమం అమలు చేస్తామని ప్రకటించిన ముఖ్యమంత్రి కార్యకర్తల సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ...కార్యకర్తలకు శిక్షణా తరగతులు నిర్వహించడం ఈనాటిది కాదు. ఎన్టీఆర్ హయాం నుంచి శిక్షణా కార్యక్రమాలు చేపడుతున్నాం. క్లీన్ అండ్ గ్రీన్ చేపట్టాం... క్లీన్ ఎనర్జీని ఎంకరేజ్ చేస్తున్నాం... క్లీన్ పాలిటిక్స్ కూడా చేస్తున్నాం. క్లీన్ పాలిటిక్స్ కు కేరాఫ్ అడ్రస్సుగా టీడీపీని నిలిపేలా కార్యకర్తలు పని చేయాలి. పాజిటివ్ పాలిటిక్స్ చేయాలి... పాజిటివ్ ఓట్లు పెంచుకోవాలి... గతానికంటే టీడీపీ ఓట్ బ్యాంక్ పెరగాలి. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమం-అభివృద్ధి కార్యక్రమాలతో పాటు... ప్రభుత్వం పడుతున్న కష్టాన్ని కూడా ప్రజలకు అర్థమయ్యేలా చెప్పాలి. నాడు ఐటీతో హైదరాబాద్ ను అభివృద్ధి చేసినట్టే... నేడు క్వాంటంతో ఏపీని, అమరావతిని అభివృద్ధి చేస్తున్నాం. క్వాంటం కంప్యూటర్ పెట్టాలని మనం అనుకుంటే... ఆ కంప్యూటర్లు తయారు చేసేందుకు సంస్థలు ముందుకొచ్చాయి. ఈ నెల 14న క్వాంటం టెస్టింగ్ రిఫరెన్స్ ఫెసిలిటీని ప్రారంభించకుంటాం. ఎస్సీ, ఎస్టీలకు ఉచితంగా సోలార్ ఏర్పాటు చేస్తున్నాం. బీసీలకు రూ.20 వేలు రాష్ట్ర ప్రభుత్వం తరపున ఇస్తున్నాం. పీఎం కుసుమ్ కింద 2 కిలో వాట్ల వరకూ సబ్సీడీ వర్తిస్తుంది. విద్యుత్‌ను వినియోగించుకోగా మిలిగినదాన్ని గ్రిడ్‌కు విక్రయించవచ్చు... ఆదాయం వస్తుంది. గత ప్రభుత్వం విద్యుత్ ఛార్జీలను 9 సార్లు పెంచి భారం వేసింది. కానీ కూటమి ప్రభుత్వం విద్యుత్ ఛార్జీలను తగ్గిస్తోంది... ఇంకా తగ్గించేందుకు చర్యలు తీసుకుంటున్నాం. సమగ్ర నీటి నిర్వహణతో భూగర్భ జలాలు పెంచడంతో పాటు ప్రాజెక్టుల్లో నీరు నింపాం. మే 15వ తేదీనే పంటలకు నీళ్లు ఇస్తాం. దామాషా ప్రకారం ప్రతీ కులానికి రాజకీయంగా ప్రాతినిధ్యం కల్పిస్తాం. నీతి నిజాయితీగా ఉంటేనే విలువగల రాజకీయాలు చేయగలుగుతాం ప్రజలకు సేవ చేయడం కోసం రాజకీయాలు చేయాలి... అంతే కానీ జీవనోపాధిగా రాజకీయాలను ఎంచుకోకూడదు. కార్యకర్తలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ఎథికల్ ఎకనమిక్ ఎంపవర్మెంట్ అనే వ్యవస్థను తెస్తాం. కార్యకర్తలు ఆరోగ్యంగా ఉండాలి. రోజూ యోగా చేయండి. యోగా ట్రైనర్స్ ద్వారా జిల్లాలో శిక్షణ ఇప్పిస్తాం. అనంతరం ప్రజల నుంచి ముఖ్యమంత్రి చంద్రబాబు వినతులు స్వీకరించారు.

## బలహీన వర్గాల ఆశాజ్యోతి జ్యోతిరావు పూలే - రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత



**తాడేపల్లి/అమరావతి, కలంకౌంటర్ :** బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి మహ్మాత్మా జ్యోతిరావు పూలే అని, మహిళా విద్య, దళిత, బడుగు వర్గాల హక్కుల కోసం, అంటరానితనం, కుల వ్యవస్థ నిర్మూలన కోసం పోరాడిన యోధుడు అని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత కొనియాడారు. జ్యోతిరావు పూలే ద్విశతబ్ది జయంతి సందర్భంగా తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో శనివారం ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి మంత్రి సవిత ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, 1827 ఏప్రిల్ 11 పూణేలో జన్మించిన సాధారణ కుటుంబంలో జన్మించారన్నారు. చిన్ననాటి నుంచే పూలే కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడారన్నారు. మాజంలో సగభాగంగా ఉన్న స్త్రీలు అభివృద్ధి చెందితేనే సమాజం అభివృద్ధి చెందుతుందని భావించిన వ్యక్తి అని అన్నారు. ఇతరులకు ఆదర్శంగా ఉండాలని ముందుగా తన భార్య సావిత్రిని పాఠశాలకు పంపారన్నారు. దేశంలో బాలికల కోసం మొట్టమొదటిసారిగా పాఠశాల స్థాపించారన్నారు. వితంతు పునర్వివాహాలు జరిపించి సమాజంలో చైతన్యం తీసుకొచ్చారన్నారు. మహిళా విద్య, దళిత, బడుగు వర్గాల హక్కుల కోసం, అంటరానితనం, కుల వ్యవస్థ నిర్మూలన కోసం పోరాడిన యోధుడు జ్యోతిరావు పూలే అని కొనియాడారు. ముఖ్యంగా బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కోసం జీవితాన్ని ధారపోశారన్నారు. తన సతీమణి సావిత్రిబాయి పూలేతో కలిసి 1848లో పూణేలో బాలికల కోసం మొదటి పాఠశాలను స్థాపించారన్నారు. తుది శ్వాస విడిచి వరకూ నమ్మిన సిద్ధాంతం కోసం పోరాడిన మహనీయుడు జ్యోతిరావు పూలే అని కొనియాడారు. జ్యోతిరావు పూలే స్ఫూర్తితో అన్న ఎన్టీఆర్ టీడీపీని స్థాపించారన్నారు. బీసీలకు, మహిళలకు, అణగారిన వర్గాలకు రాజ్యాధికారంలో భాగస్వామ్యం కల్పించిన ఘనత అన్న ఎన్టీఆర్ దేనన్నారు. ఎన్టీఆర్ బాటలో నడుస్తూ, సీఎం చంద్రబాబునాయుడు బీసీలకు అన్నింటా ప్రాధాన్యమిస్తున్నారన్నారు. బీసీలకు రాజకీయ, ఆర్థిక, సామాజిక గుర్తింపు లభించేలా ఎన్నో పథకాలు, ప్రణాళికలు అమలు చేస్తున్నారన్నారు. దేశంలోనే మొట్టమొదటిసారిగా ఏపీలోనే బీసీ రక్షణ చట్టం తీసుకురావడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇది ముమ్మాటికీ సీఎం చంద్రబాబు ఘనతేనన్నారు. బీసీల విద్యకు ప్రాధాన్యమిస్తూ బీసీ హాస్టళ్లను, గురుకులాలను వందల కోట్లాది రూపాయలు వెచ్చించి అభివృద్ధి చేస్తున్నారన్నారు. బీసీ కుల వృత్తులకు వెన్నుదన్నుగా సీఎం చంద్రబాబు నిలిచారన్నారు. ప్రతి బీసీ కుటుంబం నుంచి ఒకరిని వ్యాపారవేత్తగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తోందన్నారు. జ్యోతిరావు పూలే ద్విశతాబ్ది జయంతి ఉత్సవాలను రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు. విజయవాడలో రాష్ట్ర స్థాయి జయంతిని ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు. తమకు, తమ పార్టీకి మహ్మాత్మా జ్యోతిరావు ఆశయ సాధనే లక్ష్యమని మంత్రి సవిత తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు కార్పొరేషన్ చైర్మన్లు వీరంకి వెంకట గురుమూర్తి, పేరేపి ఈశ్వర్, ఆకాశపు స్వామి, మల్లె ఈశ్వరరావు, చిలకలపూడి పాపారావు, కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మా జ్యోతి బా పూలే 200 వ జయంతి రాష్ట్ర స్థాయి వేడుకలు

- దేశంలో విద్యా, సామాజిక సమానత్వానికి ఆద్యులు జ్యోతిబా పూలే
- పూలే ఆశయ సాధనకు కృషి చేద్దాం
- బీసీల అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉంది
- పూలే ఆశయాలు నేటికీ మార్గదర్శకం
- రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్. సవిత
- రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ & ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు
- రాష్ట్ర గనులు, భూగర్భ, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర
- వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్








**విజయవాడ, కలంకౌంటర్ :** విజయవాడలోని తుమ్మలపల్లి కళా క్షేత్రంలో శనివారం బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతి బా పూలే 200 వ జయంతి (ద్విశతాబ్ది) రాష్ట్ర స్థాయి వేడుకలు ఘనంగా పండుగ వాతావరణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖామాత్యులు ఎస్. సవిత మాట్లాడుతూ.. మహాత్మా జ్యోతిబా పూలే ఆశయాలను కొనసాగిస్తూ ఈ స్థాయిలో సేవ చేసే అవకాశం తనకు గర్వకారణమని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ ఆదేశాల మేరకు దేశవ్యాప్తంగా, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రాష్ట్రంలో పూలే జయంతిని రాష్ట్ర పండుగగా ఘనంగా నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. బీసీల అభ్యున్నతికి, రిజర్వేషన్ల అమలుకు స్వర్గీయ నందమూరి తారకరామారావు చేసిన కృషిని ఆమె స్మరించుకున్నారు. పూలే ఆశయాలకు అనుగుణంగా బీసీ గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేసిన ఘనత ఆయనదేనన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 'ఒక కుటుంబం -- ఒక పారిశ్రామికవేత్త' అనే సంకల్పంతో బీసీల అభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలిపారు. మహిళా సాధికారత, పూలే దంపతుల ప్రేరణ మహిళా విద్యకు పూలే దంపతులు నాంది పలికారని, వారి ఆశయాల వల్లే నేడు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ వంటి మహిళలు కీలక పదవుల్లో ఎదుగుతున్నారని పేర్కొన్నారు. బీసీ రక్షణ చట్టం, ప్రభుత్వ కట్టుబాటు బీసీల రక్షణ కోసం ప్రత్యేక చట్టం అవసరాన్ని నారా లోకేష్ ముందుకు తెచ్చారని, ప్రజా పాదయాత్రలో బీసీల సమస్యలను స్వయంగా తెలుసుకున్నారని తెలిపారు. ప్రభుత్వ వరాలు, బీసీల అభ్యున్నతికి కొత్త నిర్ణయాలు తీసుకున్నామన్నారు. ఈ జయంతి సందర్భంగా బీసీ సంక్షేమం కోసం ప్రభుత్వం పలు కీలక నిర్ణయాలు తీసుకుందని మంత్రి వెల్లడించారు. 6 బాలికల కళాశాలలకు ఇంటర్మీడియట్ అప్‌గ్రేడేషన్ అనుమతి గురుకుల పాఠశాలల శాశ్వత భవనాల

- 2లో

## సామాజిక విప్లవకారుడు మహాత్మా జ్యోతిరావు పూలే

### – పూలే జయంతి సందర్భంగా ఘన నివాళి అర్పించిన మంత్రి అచ్చెన్నాయుడు



**అమరావతి,కలంకౌంటర్ :** భారతదేశంలో సామాజిక సమానత్వం కోసం పోరాడిన మహా సంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే అని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. అస్పృశ్యత, కుల వివక్ష, బాల్య వివాహాలు వంటి సామాజిక అన్యాయాలకు వ్యతిరేకంగా ఆయన ధైర్యంగా పోరాడి, అణగారిన వర్గాల అభ్యున్నతికి జీవితాన్ని అంకితం చేశారని తెలిపారు. పూలే జయంతి సందర్భంగా విజయవాడ క్యాంప్ కార్యాలయంలో ఆయన ప్రతిమకు మంత్రి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ విద్య ద్వారానే సమాజంలో మార్పు సాధ్యమని నమ్మిన పూలే, 1848 నుంచే బాలికలు, వెనుకబడిన వర్గాల కోసం పాఠశాలలను ప్రారంభించి విద్యా విప్లవానికి శ్రీకారం చుట్టారని గుర్తుచేశారు. వ్యవసాయం, గ్రామీణాభివృద్ధి, కార్మికుల సంక్షేమంపై ఆయన చూపిన దృష్టి విశేషమని అన్నారు. సమాజంలోని ప్రతి ఒక్కరికీ సమాన హక్కులు కల్పించేంత వరకు నిజమైన స్వేచ్ఛ సాధ్యం కాదు అన్న పూలే సిద్ధాంతాన్ని మంత్రి ప్రస్తావిస్తూ, సమానత్వమే ఆయన ఆశయమని పేర్కొన్నారు. ఈ దిశగా ఆయన స్థాపించిన సత్యశోధక సమాజ్ సామాజిక సంస్కరణలకు దిశానిర్దేశం చేసిన గొప్ప ఉద్యమమని తెలిపారు. దేశపు తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా సావిత్రి భాయి పూలే సేవలు అమోఘమని, ఆమె బాలికా విద్యా వికాసానికి చేసిన కృషి అపారమని అన్నారు. మహాత్మా పూలే ఆశయాలు నేటి సమాజానికి మార్గదర్శకమని, ఆయన చూపిన దారిలో ప్రజలు నడవాలని మంత్రి పిలుపునిచ్చారు.

## అమరావతి 'ఘోస్ట్ క్యాపిటల్'గా మారే ప్రమాదం ఉంది: గుడివాడ అమర్నాథ్



**విజయవాడ, కలంకౌంటర్ :** ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో రాజధాని నిర్మాణం, ఉత్తరాంధ్ర అభివృద్ధి అంశాలపై మాజీ మంత్రి, వైసీపీ నేత గుడివాడ అమర్నాథ్ విమర్శలు గుప్పించారు. రాష్ట్ర ప్రజలు చంద్రబాబుకు అధికారం ఇచ్చి నాలుగోసారి మోసపోయారని, కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెడుతోందని ఆయన ఆరోపించారు. రాష్ట్రంలో అభివృద్ధి వికేంద్రీకరణను విస్మరించి, కేవలం అమరావతిపైనే లక్షల కోట్లు కుమ్మరించడం వల్ల ఉత్తరాంధ్ర తీవ్ర నిర్లక్ష్యానికి గురవుతోందని అమర్నాథ్ ఆవేదన వ్యక్తం చేశారు. లక్షల కోట్ల రూపాయలతో నిర్మిస్తున్న అమరావతి నగరం ఎప్పటికి పూర్తవుతుందో ఎవరికీ తెలియదని, అది భవిష్యత్తులో జన సంచారం లేని "ఘోస్ట్ క్యాపిటల్" (నిర్జన నగరం)గా మారే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరించారు. ఈ సందర్భంగా మలేషియాలోని 'పుత్రజయ' నగరాన్ని ఆయన ఉదాహరణగా పేర్కొన్నారు. కేవలం భవనాలు కడితే సరిపోదని, ప్రజా జీవనం లేకపోతే ఆ నగరం నిరర్థకమవుతుందని అభిప్రాయపడ్డారు. ఐదు దశాబ్దాల పోరాటం తర్వాత వైసీపీ హయాంలోనే విశాఖ రైల్వే జోన్ సాధ్యమైందని, కానీ ప్రస్తుత ప్రభుత్వం దానిపై దృష్టి సారించడం లేదని విమర్శించారు. రైల్వే జోన్ కోసం తాను చేపట్టిన దీక్షపై కేసులు నమోదు చేయడాన్ని ఖండిస్తూ, అవసరమైతే న్యాయపోరాటం చేస్తామని స్పష్టం చేశారు. కీలకమైన కేకే (KK) రైల్వే లైన్ ఒడిశాకు వెళ్లిపోతుండటం ప్రభుత్వ చేతకానితనానికి నిదర్శనమని, ఎంపీలు, ఎమ్మెల్యేలు కేంద్రంపై ఒత్తిడి తీసుకురావడంలో విఫలమయ్యారని అమర్నాథ్ విమర్శించారు. పోలవరం ప్రాజెక్టు విషయంలో కూడా ప్రభుత్వం రాజీపడుతూ రాష్ట్ర ప్రయోజనాలను దెబ్బతీస్తోందని ధ్వజమెత్తారు. వైసీపీ ఎప్పుడూ అభివృద్ధి వికేంద్రీకరణకే కట్టుబడి ఉంటుందని, అన్ని ప్రాంతాల సమాన అభివృద్ధే తమ లక్ష్యమని ఆయన పునరుద్ఘాటించారు. కేవలం ఒకే ప్రాంతంపై దృష్టి పెట్టి మిగిలిన రాష్ట్ర భవిష్యత్తును అంధకారంలోకి నెట్టవద్దని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# బడుగుల జీవితాల్లో వెలుగులు నింపిన మహనీయుడు - రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర





**మచిలీపట్నం,కలంకౌంటర్ :** బడుగు బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతికి మహాత్మ జ్యోతి రావు పూలే ఎంతగానో పాటుపడ్డారని, విద్యతో వారి జీవితాల్లో వెలుగులు నింపిన గొప్ప మహనీయులని రాష్ట్ర గనులు భూగర్భవనరులు ఎక్సైజ్ శాఖ మంత్రివర్యులు కొల్లు రవీంద్ర కొనియాడారు. మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి పురస్కరించుకొని శనివారం ఉదయం నగరంలోని పెడన మార్గంలో వలందపాలెం లో ఉన్న మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి మంత్రివర్యులు, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావుతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నగరంలోని జిల్లా పరిషత్ సమావేశం మందిరంలో పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు మంత్రివర్యులు ముఖ్యఅతిథిగా విచ్చేసి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ సామాన్య కుటుంబంలో పుట్టి బడుగు బలహీన వర్గాల ప్రజల జీవితాల్లో వెలుగులు నింపిన మహనీయుడు జ్యోతిరావుపోలే అని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. దాదాపు 200 సంవత్సరాల క్రితం ఒక సామాన్య కుటుంబంలో పుట్టి బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన మహనీయుడు పూలే అన్నారు. పేదరికంతో ఏ ఒక్కరూ చదువుకు దూరం కాకూడదనే లక్ష్యంతో అనేక ఉద్యమాలు చేపట్టారు. ఆయన జీవితం మొత్తం కూడా పోరాటాలతోనే నడిచిందన్నారు. . ఆ పోరాటాల్లో భాగంగా తన భార్యకు విద్య నేర్పించి భారతదేశంలో మొట్టమొదటిసారి మహిళలకి విద్యాభ్యాసానికి శ్రీకారం చుట్టిన ఘనత జ్యోతిరావు పూలే గారిదేనన్నారు. పిల్లలు పుడితే వాళ్ల ఉద్యమానికి ఇబ్బంది వస్తుందని పిల్లల్ని కూడా కనకుండా చేసినటువంటి త్యాగం భవిష్యత్ తరాలకు ఆదర్శం అన్నారు. . మహాత్మా గాంధీ గారే మహాత్మా అని జ్యోతిరావు పూలే గారి గురించి మాట్లాడారంటే ఆయన ఎంత మహాత్ముడో అర్థం చేసుకోవచ్చున్నారు. మానవ సేవే మాధవ సేవ' అంటూ నినదించారన్నారు. . ఒక జాతి పైన వేరొక జాతి పెత్తనం చలాయించినంత కాలం ఆ జాతులు అనగతొక్కబడతాయి అని చెప్పి.. గళం విప్పిన యోధుడు పూలే అన్నారు. మహాత్మా జ్యోతిరావు పూలే స్ఫూర్తితో బడుగు బలహీన వర్గాలకు అండగా నిలిచిన ఘనత అన్న ఎన్టీఆర్ గారిదేనన్నారు. . బడుగు బలహీన వర్గాల బాగు కోసం కృషి చేశారన్నారు. . రాజకీయ రిజర్వేషన్లు కల్పించి రాజకీయాల్లో అవకాశం ఇచ్చారన్నారు. . అనేక సంక్షేమ పథకాలు అమలు చేశారన్నారు. . బీసీల కోసం ప్రత్యేకంగా రెసిడెన్షియల్ స్కూల్స్, హాస్టల్స్ ప్రారంభించిన ఘనత టీడీపీదేనన్నారు. బీసీలకు తోడ్పాటు అందిస్తే అద్భుతాలు సృష్టిస్తారనే లక్ష్యంతో ఆదరణ, స్కిల్ డెవలపెంట్, సబ్ ప్లాన్, కార్పొరేషన్ రుణాలు ప్రారంభించారన్నారు.. బీసీల పట్ల దుర్మార్గాలను అడ్డుకోవడమే లక్ష్యంగా బీసీ రక్షణ చట్టం తీసుకొస్తున్నామని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. అమరావతిలో పూలే స్మారక భవనాన్ని ఏర్పాటు చేయడానికి కూడా ప్రభుత్వం ముందుకు రావడం అభినందనీయం అన్నారు. . త్వరలోనే స్మారక భవనం పూర్తి చేస్తామన్నారు. జ్యోతిరావు పూలే ఆశయాల సాధన కోసం ప్రభుత్వం చిత్త శుద్ధితో పనిచేస్తోందన్నారు. జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ మాట్లాడుతూ జ్యోతిరావు పూలే గొప్ప సంఘసంస్కర్త అని, సమాజం బాగుండాలని ఉద్దేశంతో తన సతీమ-ణికి తొలుత విద్య నేర్పి ఉపాధ్యాయురాలు చేసి ఆమె ద్వారా బాలికలు చదువు నేర్చుకోవాలని ప్రోత్సహించారన్నారు. జీవితంలో మనకు ఎదురయ్యే అనుభవాలు మనకు పాఠాలు నేర్పుతాయని ఆ నేర్పించిన పాఠాలు మన అభివృద్ధితో పా సమాజం అభివృద్ధి చెందాలని భావించే వారే మహాత్ములు అవుతారన్నారు. ఒకసారి ఆయన ఊరేగింపులో పాల్గొన్నప్పుడు ఆ ఊరేగింపు అపవిత్రమైందని తాను పాల్గొనడం వలన అపవిత్రమైనదని తనను అవమానించడం జరుగుతుందన్నారు. ఈ విషయమై ఆయన మనసులో చాలా లోతుగా ఆలోచించి చలించిపోయి ఆ తర్వాత అధ్యయనం చేశారన్నారు. థామస్ పెయిన్ రాసిన మానవ హక్కుల పుస్తకం ఆయన పైన చాలా ప్రభావం చూపిందన్నారు. ప్రతి మనిషికి హక్కులు ఉంటాయని అప్పుడు పూలేకు అర్థమైందన్నారు. ఆ విధంగా హక్కులు ఉంటే వాటిని ఇతరులు హరించకూడదని, అందరికీ అందవలసిన అవకాశాలు ఏ ఒక్కరో తీసుకోవడం సరైనది కాదని ఆయన బలంగా నమ్మారు. ఆ పుస్తకం చాలా మంది చదివే ఉంటారని, అలాంటి ఆలోచన చాలా మందికి వచ్చినప్పటికీ కార్యరూపం దాల్చడం కొద్దిమందికే ఉంటుందని, అందులో పూలే అగ్రగన్యులుగా నిలిచారన్నారు. ప్రస్తుతం ఒక సంస్థను నెలకొల్పడం ఎంతో సులభమని అయితే ఆ కాలంలో ఒక సంస్థను నెలకొల్పడానికి చాలా కష్టాలు ఎదుర్కోవాల్సి వచ్చేదన్నారు. ఆ రోజుల్లో సత్యశోధన సమాజం దేశంలో మొదటిసారిగా నెలకొల్పి విద్య కోసం ఎంతగానో కృషి చేసి అందరికీ ఆదర్శంగా నిలిచారన్నారు. బాల హత్య ప్రతిబంధక్ సంస్థ అనే మరొక సంస్థను కూడా నెలకొల్పారన్నారు. ప్రతి ఆశయాన్ని కూడా సంస్థ ద్వారా కొనసాగించాలనీ , తన తర్వాత కూడా ముందుకు సాగాలి అనే ఉద్దేశంతో సంస్థను నెలకొల్పారన్నారు. ఇలాంటి మహనీయుల జీవిత చరిత్రను కేవలం సమాచారం కోసం తెలుసుకోవడమే కాకుండా వాస్తవంగా వారి నుండి ప్రతి ఒక్కరూ స్ఫూర్తి పొందాలన్నారు. ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకుంటూ ఆయన ఆశయాలను అనుసరిస్తూ ముందుకు సాగాలన్నారు. ఆయన మంచి ఆలోచనతో సంస్థలు నెలకొల్పి ఎంత గొప్పవారయ్యారో ఆ విధంగా సమాజంలో అవకాశం వచ్చినప్పుడు గానీ లేదా అవకాశం సృష్టించుకోనైనా పోరాటం చేయాలన్నారు. ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే బడుగు బలహీన వర్గాల అభివృద్ధి సంక్షేమం కోసం ఎంతగానో సేవ చేశారన్నారు సమాజంలో బడుగు బలహీనవర్గాల ప్రజలకు అందరితో సమానంగా గౌరవం దక్కాలని ఆలోచించారని, విద్య ద్వారానే అది సాధ్యమవుతుందని గుర్తించి వారిని విద్యావంతులు చేసేందుకు కృషి చేశారన్నారు. ఆయన సతీమణి సావిత్రిబాయి పూలే కు విద్య నేర్పి ఆమె ద్వారా మహిళలందరినీ విద్యావంతులు చేయాలని, పురుషులతో సమానంగా వారు కూడా సమాజంలో ఎదగాలని, దేశంలోనే మొట్టమొదటి మహిళా పాఠశాలను ఏర్పాటు చేశారన్నారు. అంతేకాకుండా పగలంతా పనిచేసే శ్రామికుల కోసం రాత్రిపూట కూడా తరగతులు నిర్వహించి వారిని విద్యావంతులు చేశారన్నారు. విద్య ద్వారా అసమానతలు తొలగిపోతాయని సిద్ధాంతాన్ని గట్టిగా నమ్మి అందుకోసం కృషి చేశారన్నారు. ఆయన తన జీవిత కాలమంతా విద్యాభివృద్ధి కోసం శ్రమించారన్నారు. ఆయన చేసిన సేవలకు గుర్తుగా ప్రజలు ఆయనను మహాత్మా అని గౌరవంతో పిలిచారన్నారు. 200 సంవత్సరాలు దాటిన ఆయనను ఆదర్శంగా తీసుకొని ఆయనను ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరూ బీసీ సామాజిక వర్గాల అభివృద్ధికి తోడ్పడాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిసి సంక్షేమం సాధికారత అధికారి జి రమేష్, మచిలీపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుంచె నాని, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గొర్రెపాటి గోపీచంద్, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గోపు సత్యనారాయణ, మునిసిపల్ మాజీ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, పలువురు సహాయ వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారులు, వసతి గృహ సంక్షేమ అధికారులు, సిబ్బంది, ప్రజలు, విద్యార్థులు పాల్గొన్నారు.




# గొల్లగూడెం అగ్నిప్రమాద బాధిత కుటుంబానికి లంకిశెట్టి చేయూత.....



**మచిలీపట్నం,కలంకౌంటర్ :** మచిలీపట్నం నియోజకవర్గం బుద్దాలపాలెం శివారు గొల్లగూడెంలో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదంలో సర్వస్వం కోల్పోయిన ఒంటరి మహిళకు లంకిశెట్టి ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో శనివారం నిత్యవసర వస్తువులు, వంటసామాగ్రి, బట్టలు , బియ్యం రెండు వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని లంకిశెట్టి ఫ్రెండ్స్ సర్కిల్ కన్వీనర్ న్యాయవాది లంకిశెట్టి బాలాజీ మచిలీపట్నం అందజేశారు. మార్చి 27 తారీఖున విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో బందరు మండలం బుద్ధాల పాలెం శివారు గొల్లగూడెం కు చెందిన దేవనబోయిన అంజమ్మ ఇల్లు పూర్తిగా అగ్నికి అహుతి అయి పోయింది. ఆ ఇంటిలో అంజమ్మ మరియు పదో తరగతి చదువుతున్న కుమార్తె లావణ్య కాపురం ఉంటున్నారు. కేవలం కట్టుబట్టలతో ప్రాణాలతో బయటపడ్డారు. అగ్నిప్రమాద బాధిత కుటుంబానికి ప్రభుత్వ గృహ నిర్మాణ సంస్థ ద్వారా ప్రభుత్వం ఇంటి సామాగ్రిని అందించాలని జిల్లా కలెక్టర్ ను లంకిశెట్టి బాలాజీ కోరారు. అగ్నిప్రమాద బాధితులకు రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం ఇస్తున్న 5,000 రూపాయలు సరిపోవడం లేదని ఆర్థిక సహాయాన్ని లక్ష రూపాయలు పెంచాలని బాలాజీ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ పబ్లిక్ ప్రాసిక్యూటర్ అడపా మురళికృష్ణ,కటీరెడ్డి మురళి, ఓంకారం తదితరులు పాల్గొన్నారు

# వినియోగదారుడి అమాయకత్వాన్ని బలహీనతగా భావించవద్దు

– ప్రముఖ న్యాయవాది జూనెబోయిన శ్రీనివాస్




**జగ్గయ్యపేట,కలంకౌంటర్ :** ప్రజల్లో వినియోగదారుల హక్కులపై అవగాహన పెంపొందించడంతోపాటు బాధితులకు న్యాయపరమైన సహాయం అందించేందుకు స్థానిక కర్లపాటి చారిటబుల్ ట్రస్ట్ కార్యాలయంలో వినియోగదారుల సేవా కేంద్రం ప్రారంభించినట్లు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వినియోగదారుల సంఘాల సమైక్య క్యాపో వైస్ చైర్మన్ కర్లపాటి వెంకట శ్రీనివాసరావు తెలిపారు. ప్రముఖ న్యాయవాది జూనెబోయిన శ్రీనివాసరావు రిబ్బన్ కట్ చేసి శుక్రవారం కార్యాలయాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా జూనెబోయిన శ్రీనివాసరావు మాట్లాడుతూ వినియోగదారుల చట్టం సామాన్యుడి చేతిలో ఉన్న శక్తివంతమైన ఆయుధమని పేర్కొన్నారు. చట్టంపై అవగాహన ఉంటే చిన్న వినియోగదారుడు సైతం పెద్ద కంపెనీలపై న్యాయం సాధించగలరని తెలిపారు. ఈ సేవ కేంద్రం ద్వారా ప్రజలకు ఫిర్యాదుల దాఖలు న్యాయ సలహాలు కోర్టు సహాయం అందించటానికి తాను సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు వ్యాపార వర్గాలు లాభం కోసం మోసం చేయకుండా నిజాయితీతో వ్యవహరించాలని సూచించారు. వినియోగదారుడు చైతన్యవంతుడైతే సమాజం మోసరహితమవుతుందని పేర్కొన్నారు. కర్లపాటి ట్రస్ట్ సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా కర్లపాటి మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో అధిక ధరలు నాసిరకం వస్తువులు బిల్లు ఇవ్వకపోవడం ఆన్లైన్ మోసాలు సేవల లోపాలు వంటి సమస్యలతో వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు వినియోగదారులు మౌనంగా ఉండకుండా ఈ సేవా కేంద్రాన్ని వినియోగించుకొని తమ హక్కులను రక్షించుకోవాలని సూచించారు. వినియోగదారుడి హక్కు అంటే కేవలం చట్టపరమైన హక్కు మాత్రమే కాదని అది ప్రతి కుటుంబ ఆర్థిక రక్షణ అని పేర్కొన్నారు. ప్రతి వినియోగదారుడు కొనుగోలు సమయంలో బిల్లు తీసుకోవడం నాణ్యత పరిశీలించటం మోసం జరిగితే వెంటనే ఫిర్యాదు చేయటం అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. వ్యాపారులు వినియోగదారుల విశ్వాసాన్ని కాపాడే విధంగా నాణ్యతతో కూడిన సేవలు అందించాలని ప్రభుత్వ యంత్రాంగం మార్కెట్ పై కఠిన పర్యవేక్షణ చేపట్టాలని మీడియా ప్రజల్లో అవగాహన పెంపొంది ంచడంలో భాగస్వామ్యం కావాలని కోరారు. కాగా ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ప్రతినిధులు రాయపూడి వెంకటేశ్వరరావు, సిహెచ్ కోటేశ్వరరావు, సిహెచ్ నరసింహారావు వివిధ సామాజిక వర్గాల ప్రతినిధులు వినియోగదారుల హక్కుల కార్యకర్తలు ట్రస్ట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# లక్ష్యం వైపు సాగండి, వ్యసనాలకు దూరంగా ఉండండి - సి.ఐ టి.వి.రామారావు పిలుపు



**ఉయ్యూరు,కలంకౌంటర్ :** ఉయ్యూరు స్థానిక కే నైన్ ఎడ్యుకేషన్ అకాడమీలో మానవత సేవా సంస్థ ఆధ్వర్యంలో సమాజ సంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే ద్విశతాబ్ది జయంతి వేడుకలు శనివారం అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ టి.వి. రామారావు జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి ఆయన ప్రసంగిస్తూ నాటి సమాజంలోని దురాచారాలను, నేటి యువత తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరిస్తూ, నాటి సామాజిక పూర్వం పదేళ్ల లోపే బాల్య వివాహాలు జరిగేవని, సతి ఆచారం వంటి భయంకరమైన దురాచారాలు ఉండేవని గుర్తుచేశారు. సతి ఆచారం సమయంలో మహిళల అరుపులు బయటకు వినపడకుండా ఉండేందుకు పెద్ద పెద్ద డప్పులు వాయించేవారని, అటువంటి చీకటి రోజుల్లో పూలే దంపతులు విప్లవాత్మక మార్పులు తెచ్చారని కొనియాడారు. 1848లోనే బాలికల కోసం పాఠశాల స్థాపించిన పూలే దంపతుల కృషి వల్లే నేడు మహిళలు చదువుకుని సమాజంలో గౌరవప్రదమైన స్థానాల్లో ఉన్నారని, వారి త్యాగాలను విద్యార్థినులు ఎన్నటికీ మరువకూడదని పేర్కొన్నారు. విద్యార్థులు ముఖ్యంగా మగపిల్లలు గంజాయి, మద్యం, సిగరెట్లు వంటి వ్యసనాలకు దూరంగా ఉండాలని హెచ్చరించారు. కేవలం బుకిష్ నాలెడ్జ్ కాకుండా లోకజ్ఞానం కలిగి ఉండాలని సూచించారు. సోషల్ మీడియాలో మన ఆసక్తిని బట్టే కంటెంట్ వస్తుందని, ఇన్ స్టాగ్రామ్, యూట్యూబ్ లలో చదువుకు, కెరీర్ కు సంబంధించిన విషయాలు కాకుండా అనవసరమైన అంశాలు చూస్తున్నారంటే మనం పతనానికి దారితీస్తున్నట్టేనని స్పష్టం చేశారు. మైనర్ వయసులో ఆకర్షణలకు లోనై జీవితాలను నాశనం చేసుకోవద్దని, చదువు పూర్తి చేసి జీవితంలో స్థిరపడిన తర్వాతే వైవాహిక జీవితం గురించి ఆలోచించాలని హితవు పలికారు. సినిమాల ప్రభావంతో తప్పుదారి పట్టవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో మానవత సేవా సంస్థ ప్రతినిధులు, అకాడమీ నిర్వాహకులు పినమాల నాగ కుమార్,మానవత చైర్మన్ కొలసాని రవికుమార్,ఎం.జి. రవి కుమార్, రూరల్ ఎస్. ఐ సుభాషిణి, నాగార్జున జ్యూలరీ అధినేత బొర్ర నాగేశ్వరరావు, సివిల్ సప్లాయ్ ఎంప్లాయ్ ఆలూరి కిరణ్ , మానవత సభ్యులు చేవూరి రవి సుధాకర్ ,మహంకాళి ఫవన్ పణో కుమార్ గుంజా శివరామకృష్ణ ఉపాధ్యాయులు మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# మహాత్మ జ్యోతిరావు పూలే కు ఘనంగా నివాళులర్పించిన బండి రామకృష్ణ




**మచిలీపట్నం,కలంకౌంటర్ :** మచిలీపట్నంలో ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి ని పురస్కరించుకొని LIC వద్ద ఉన్న పూలే విగ్రహానికి ఘనంగా నివాళులర్పించిన మచిలీపట్నం జనసేన పార్టీ ముఖ్యులు ఈ సందర్భంగా బండి రామకృష్ణ మాట్లాడుతూ భారతదేశ సామాజిక విప్లవ పితామహుడు, అణగారిన వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి సందర్భంగా స్థానిక ఎల్ఐసి కార్యాలయం వద్ద ఉన్న పూలే విగ్రహానికి మచిలీపట్నం జనసేన పార్టీ ఇన్చార్జ్, డీసీఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా బండి రామకృష్ణ మాట్లాడుతూ.. సమాజంలో విద్య, సమానత్వం కోసం పూలే చేసిన పోరాటం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని కొనియాడారు. మహాత్మ పూలే ఆశించిన సమసమాజ స్థాపన కోసం జనసేన పార్టీ అహర్నిశలు కృషి చేస్తోంది. వెనుకబడిన వర్గాలకు రాజకీయ, సామాజిక ప్రాధాన్యత దక్కాలన్నదే పవన్ కళ్యాణ్ గారి ఆశయం. పూలే బాటలో నడుస్తూ పేద ప్రజల గొంతుకగా జనసేన నిలుస్తుంది అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బండి రామకృష్ణతో పాటు జనసేన పార్టీకి చెందిన పలువురు ము-ఖ్య నాయకులు, జనసైనికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. పూలే విగ్రహం వద్ద జనసైనికులు నినాదాలు చేస్తూ ఆయన సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు గడ్డం రాజు, మండల అధ్యక్షులు గళ్ళా తిమోతి, యూత్ అధ్యక్షులు కూనపురెడ్డి ప్రసాద్, నాయకులు కొట్టే వెంకట్రావు, పినిశెట్టి వేణుగోపాల్, గంపల భవాని, జన్ను నాగరాజు, మహమ్మద్ సమీర్, మహమ్మద్ బాషి, కొక్కు లక్ష్మణ్, చిలంకుర్తి పిచ్చయ్య, తోట భాస్కరరావు, త్రిపురారి తరుణ్ కుమార్, తోట రాజేష్, సంకుల నాని, కందుల ఫణి, ఈవన మణి బాబు, ఎరువ శ్రీనివాసరావు, బీరం సుదర్శన్, చింతగుంటల శ్రీనివాసరావు, గంపల కృష్ణ, నరహరిశెట్టి రామ్, కర్రి మహేష్ బాబు, వడ్డీ చిరంజీవి, కురపు యేసు, పలనియప్ప కోటిరెడ్డి, దాసరి నవీన్, గున్నం వాసు, ఏడుంబాకుల వాసు, బండి కరుణాకర్, బొద్దుల పవన్, వంపుగడవల చరణ్, వేమూరి చక్రి, మైకిల్, మణికంఠ, నాయుడు, శాయన శివయ్య మరియు భారీ సంఖ్యలో జనసైనికులు పాల్గొన్నారు.

# జగిత్యాలలో బీఆర్ఎస్ భారీ బహిరంగ సభ: జీవన్ రెడ్డి చేరికకు ముహూర్తం ఖరారు



**తెలంగాణ, కలంకౌంటర్ :** జగిత్యాలలో ఈనెల 20వ తేదీ సాయంత్రం 5 గంటలకు నిర్వహించనున్న బీఆర్ఎస్ భారీ బహిరంగ సభ కోసం గులాబీ శ్రేణులు సమరోత్సాహంతో సిద్ధమవుతున్నాయి. సుమారు లక్ష మంది జనసమీకరణే లక్ష్యంగా పార్టీ నాయకత్వం భారీ ఏర్పాట్లు చేస్తోంది. ఈ సభకు సంబంధించి అనువైన ప్రదేశాన్ని ఖరారు చేసేందుకు ఈరోజు పార్టీ ముఖ్య నేతలు క్షేత్రస్థాయిలో పర్యటించారు. జిల్లా అధ్యక్షుడు విద్యాసాగర్ రావు, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, ఎమ్మెల్సీ ఎల్ రమణ, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్, ఇటీవల కాంగ్రెస్‌కు రాజీనామా చేసిన సీనియర్ నేత జీవన్ రెడ్డి, మాజీ జెడ్పీ చైర్‌పర్సన్ వసంత తదితరులు కలిసి జగిత్యాలలోని ఎస్‌కేఎన్ఆర్ డిగ్రీ కళాశాల మైదానం, ఓల్డ్ బస్టాండ్ సమీపంలోని కాలేజీ గ్రౌండ్, మోతె రోడ్డు ప్రాంతాలను నిశితంగా పరిశీలించారు. ఈ బహిరంగ సభకు అత్యంత ప్రాధాన్యత ఏర్పడటానికి ప్రధాన కారణం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సమక్షంలో మాజీ కాంగ్రెస్ నేత, మాజీ మంత్రి జీవన్ రెడ్డి అధికారికంగా పార్టీలో చేరనుండటమే. ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ గడ్డపై కేసీఆర్‌తో కలిసి పనిచేసే అవకాశం రావడం తన అదృష్టమని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పిస్తూ, గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనతో పోల్చితే ఈ రెండేళ్లలో అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని మండిపడ్డారు. రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని కేసీఆర్ మళ్లీ అధికారంలోకి రావాలని, ప్రస్తుత రేవంత్ రెడ్డి ప్రభుత్వం పోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ భారీ సభ ద్వారా ఉత్తర తెలంగాణ

# సమానత్వం, విద్యా, బడుగు వర్గాల అభ్యున్నతికి మహాత్మా జ్యోతిరావు పూలే చేసిన కృషి చిరస్మరణీయం: ఎమ్మెల్యే యార్లగడ్డ



**గన్నవరం,కలంకౌంటర్ :** సమాజంలో సమానత్వం, విద్యా, బడుగు వర్గాల అభ్యున్నతి కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని ఏపీ ప్రభుత్వ విప్, గన్నవరం నియోజకవర్గ ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు కొనియాడారు. శనివారం గన్నవరం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే, పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రెండు శతాబ్దాల క్రితమే పూలే సమానత్వం, విద్య కోసం పోరాడారని, ఆయన ఆశయాలు నేటికీ సమాజానికి మార్గదర్శకమని అన్నారు. పూలే చూపిన దారిలోనే సాగుతూ, స్వర్గీయ ఎన్టీ రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించిన తర్వాతే రాష్ట్రంలో బీసీలకు నిజమైన రాజ్యాధికారం లభించిందని పేర్కొన్నారు. ఎన్టీఆర్ రాజకీయ రంగప్రవేశానికి ముందు వరకు అధికార వ్యవస్థ కొద్ది వర్గాలకే పరిమితమై ఉండేదని, మండల వ్యవస్థను ప్రవేశపెట్టి, స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు అమలు చేయడం ద్వారా బీసీలకు రాజకీయ అవకాశాలు కల్పించిన ఘనత ఎన్టీఆర్‌కే దక్కుతుందని వివరించారు. అంతకుముందు ఉన్న రాజరిక, వంశపారంపర్య రాజకీయాలకు ముగింపు పలికి, సాధారణ ప్రజలు కూడా మంత్రుల స్థాయికి ఎదగగలిగే పరిస్థితులు ఏర్పరిచిన నాయకుడు ఎన్టీఆర్ అని గుర్తుచేశారు. మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయాల స్ఫూర్తితోనే బీసీల అభ్యున్నతికి తెలుగుదేశం పార్టీ కట్టుబడి పనిచేస్తుందని ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గన్నవరం ఏఎంసీ చైర్మన్ గూడవల్లి నరసింహారావు, గన్నవరం మండల టిడిపి అధ్యక్షులు గూడపాటి తులసి మోహన్, కూటమి నాయకులు కొండేటి వెంకటేశ్వరరావు, మోదుగుమూడి సత్యనారాయణ, జొన్నలగడ్డ సుధాకర్, కంభంపాటి లక్ష్మి నరసమ్మ, బోడపాటి రవి, మల్లారెడ్డి కిషోర్, జాస్తి శ్రీధర్, తుల్లిమిల్లి ఝాన్సీ, పాలడుగు వెంకట వరప్రసాద్, జాస్తి మురళి, కానూరు శేషు మాధవి, చిమట రవి వర్మ, అన్నే హరి కృష్ణ, మండాది రవీంద్ర, బుస్సే నాగ ప్రసాద్, కొసరాజు సాయిరాం, వలివేటి కిషోర్, మద్దినేని వెంకటేశ్వరరావు, తిరువీధి నరేష్, బుస్సే సరిత, జాస్తి రేణుక , అన్నే ధనలక్ష్మి, కాగితాల నాగరాజు, మణిమాల వెంకట అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# వ్యాపార రంగం నుంచి సేవా పథం వైపు

- మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు గా ఛాన్స్
- అంచెలంచెలుగా ఎదిగిన ఇల్లూరు లక్ష్మయ్య





**కర్నూలు,కలంకౌంటర్ :** ఉన్నత విద్యనభ్యసించి వ్యాపార రంగంలో రాణించి సేవా పదం వైపు వచ్చిన ప్రముఖ వ్యాపారవేత్త ఇల్లూరి లక్ష్మయ్య కు ఎంతో చరిత్ర కలిగిన ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు గా సువర్ణావకాశం లభించింది.క్రమశిక్షణ,సమయపాలన,సమాజం పట్ల గౌరవం, ఆర్యవైశ్యుల అభ్యున్నతికి చేతనైనంత సాయం చేయాలన్న తపన మహాసభ అధ్యక్షుడు స్థానంలో నిలిపాయి. మాజీ మంత్రి టీజీ వెంకటేష్, మంత్రి టీజీ భరత్ అడుగుజాడల్లో నడుస్తూ ఎన్నో సేవా సంస్థల్ని సమర్థవంతంగా నిర్వహించడంలో ఇల్లూరి లక్ష్మయ్య కీలక పాత్ర వహిస్తున్నారు.రాష్ట్రంలో అన్ని జిల్లాల నాయకులు,ప్రముఖులతో సత్సంబంధాలు కొనసాగిస్తున్నారు.అందరి సహకారంతో చరిత్రలో నిలిచిపోయేలావిజయవాడ లో మహాసభ నూతన భవన నిర్మాణం పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలన్న దృఢ సంకల్పంతో పాటు సేవా కార్యక్రమాలు విస్తృతం చేయాలన్న యోచనలో మహాసభ అధ్యక్షుడు ఇల్లూరి లక్ష్మయ్య అడుగులు పడనున్నాయి.రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో సేవా భావం ఉన్న ఆర్యవైశ్య నాయకులు ఉండటంతో ఈ రెండేళ్ల పదవీ కాలంలో చేయూత ఇచ్చేలా మరిన్ని కార్యక్రమాలు నిర్వహించనున్నారు.





**తండ్రి కోరిక మేరకే వ్యాపారంలోకి..** ఇల్లూరు కృష్ణమూర్తి లలితమ్మ లకు నాలుగో సంతానంగా 1965 సంవత్సరం జూన్ 21వ తారీఖున కర్నూల్లో జన్మించారు విద్యాభ్యాసం ఆర్ సి ఎం స్కూల్, టౌన్ మోడల్ స్కూల్ ఇంటర్మీడియట్ కోల్స్ కాలేజీ లో చదువుకొన్నారు.వారి తండ్రి కోరిక మేరకు వ్యాపారంగంలో ప్రవేశించి రియల్ ఎస్టేట్ వ్యాపారం కొరకు బేతంచెర్ల లో వెళ్లి అక్కడే మైనింగ్ వ్యాపారం స్లాబ్ పాలిషింగ్ ఇండస్ట్రీస్ వ్యాపారాల్లో స్థిరపడం జరిగింది. 1985 వ సంవత్సరంలో అనంతలక్ష్మి తో వివాహం జరిగింది. వీరికి 1987 సంవత్సరంలో కుమారుడు శ్రీకాంత్ 1989వ సంవత్సరంలో కుమార్తె శిల్ప జన్మించడం జరిగింది 1990 సంవత్సరంలో శ్రీ లలిత కృష్ణా స్లాబ్ పాలిషింగ్ ఫ్యాక్టరీ నిర్మించి నిర్వహించారు. ఆ తర్వాత జటాధర స్లాబ్ ఇండస్ట్రీస్ ను ఆ తర్వాత సాయిశ్వరా మినరల్ ఇండస్ట్రీస్ ను ఆ తర్వాత లలిత కృష్ణా మార్బుల్స్ పరిశ్రమల స్థాపించి మైనింగ్ వ్యాపారాన్ని విస్తరించి వందలాది మంది కార్మికులకు క్వారీ లేబర్ లకు జీవనోపాధి కల్పించడం జరిగింది. వ్యాపార రంగంలో తనకంటూ ఒక గుర్తింపును తెచ్చుకుని ఆ తర్వాత రోటరీ క్లబ్ అధ్యక్షుడిగా ఉండి సామాజిక సేవ సంక్షేమం సాంస్కృతిక క్రీడా కార్యక్రమాలు కార్యక్రమాలు ఎన్నో నిర్వహించి రోటరీ ఇంటర్నేషనల్ అవార్డ్స్, రోటరీ సైటేషన్ అవార్డు, అందుకోని అందరి అభిమానాన్ని చూరగొన్నారు. బేతంచెర్ల లోని శిరిడి సాయిబాబా మందిరానికి ట్రస్టీగా శ్రీ సరస్వతి శిశు మందిర్ ఉన్నత పాఠశాలకు సహకారదర్శిగా ఫ్యాక్టరీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉపాధ్యకులుగా పర్యావరణ పరిరక్షణ సమితి కన్వీనర్ గా అనేక సంస్థలకు ఆర్థిక సహకారం అందించి అభివృద్ధిలో తన వంతు బాధ్యతగా నిబద్ధతతో పని చేశారు 2001వ సంవత్సరంలో కర్నూలు జిల్లా ఆర్యవైశ్య సంఘానికి కార్యదర్శిగా పని చేసి అప్పటి అధ్యక్షులు ఈపురు సుధాకర్ లక్ష్మయ్య అత్యుత్తమ పనితీరును చూసి కొణిజేటి రోశయ్య చేతులమీదుగా గోల్డ్ మెడల్ బహుకరించడం జరిగింది. 2003వ సంవత్సరంలో జిల్లా ఉపాధ్యక్షుడు గాను 2005 లో టీజీ వెంకటేష్ ఆశీస్సులతో కర్నూలు ఉమ్మడి జిల్లా ఆర్యవైశ్య సంఘానికి అధ్యక్షుడిగా ఎన్నిక అయ్యారు. అదృష్టవశాత్తు 2005 సంవత్సరానికి ఆర్యవైశ్య మహాసభ ఆవిర్భవించి వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కర్నూల్ లో కొణిజేటి రోశయ్య , టీజీ వెంకటేష్ ని ఆహ్వానించి ఆర్యవైశ్య మహాసభ శతజయంతి ఉత్సవాలు మొట్టమొదటగా కర్నూల్ లోనే జరపడమే కాకుండా శతజయంతోత్సవాలను పునస్కరించుకొని పేద ఆర్యవైశ్యులకు ఉపాధి కల్పించాలని దాతల సహకారంతో 250 కుట్టు మిషన్లు 60 గ్రైండర్లు 20 తోపుడు బండ్లు పేద ఆర్యవైశ్యులకు ఉచితంగా ఇచ్చి వారికి జీవనోపాధి కల్పించడానికి కృషి చేశారు. చేసిన కార్యక్రమాలకు గుర్తింపుగా అప్పటి ఆర్యవైశ్యమహాసభ అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ ఉత్తమ జిల్లా అధ్యక్షులుగా ప్రకటించి టీజీ వెంకటేష్ చేతుల మీదుగా అవార్డు ఇచ్చి సత్కరించడం జరిగింది టీజీ వెంకటేష్ 2007 సంవత్సరం లో ఒబిలి శెట్టి కనకరాజు గారి నేతృత్వంలోని ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ లో కార్యదర్శిగా నియమించడం జరిగింది .2009లో ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులుగా ఇమ్మడిశెట్టి కోటేశ్వరరావు గారు ఎన్నిక కావడం వారి టీం లో రాష్ట్ర ఉపాధ్యకులుగా పనిచేయడం జరిగింది ఆ టైంలోనే ఆర్యవైశ్య ఆత్మీయ సమ్మేళనమని విజయవాడలో వేలాదిమంది వైశ్యులతో గొప్ప బహిరంగ సభను ఏర్పాటు చేయడం జరిగింది ఆ సభను సక్సెస్ చేయడంలో లక్ష్మయ్య పాత్ర కూడా ఉందని చెప్పడంలో ఎలాంటి అతియో శక్తి లేదు .కొణిజేటి రోశయ్య ముఖ్యమంత్రిగా ఈ సభలో పాల్గొన్నారు.టీజీ వెంకటేష్ కోట్రికే మధుసూదన్ గుప్త వెల్లంపల్లి శ్రీనివాస్ శాసనసభ్యులుగా ఈ సమావేశంలో పాల్గొన్నారు. అలాగే 2011వ సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభకు కాళ్ళకూరి నాగబాబు అధ్యక్షులుగా ఎన్నికవడం మరి వారి టీంలో ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభకు ఆర్గనైజింగ్ సెక్రటరీగా పని చేయడం జరిగింది అదే టైంలో రోటరీ క్లబ్ అసిస్టెంట్ గవర్నర్గా కూడా పనిచేశారు..రోటరీ సంస్థల్లో కూడా అనేక ప్రతిష్టాత్మక అవార్డులు తీసుకొన్నారు. ఒకవైపు వ్యాపారంగం మరొకవైపు సేవారంగం , రాజకీయాలు ,సంఘాలు అన్నిటినీ సమన్వయం చేస్తూ చిన్న వయసులోనే రాష్ట్రస్థాయిలో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు ..2013లో పాలాది మాణిక్య ప్రభు అధ్యక్షులు కావడం వారి టీంలో కూడా ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులుగా రెండవసారి పదవినియాలంకరించడం జరిగింది .2017 సంవత్సరంలో అప్పటి వాసవి సత్ర సముదాయాల అధ్యక్షులు కోటేశ్వరరావు వాసవి సత్ర సముదాయాల్లో కార్యవర్గ సభ్యుడిగా అవకాశం ఇవ్వడం జరిగింది అదే సంవత్సరం మరో ప్రతిష్టాత్మక సంస్థ శ్రీ కాశి అన్న పూర్ణ వాసవి ఆర్యవైశ్య వృద్ధాశ్రమం అన్న సత్రం సంస్థలో కార్యవర్గ సభ్యుడిగా టీజీ వెంకటేష్ అవకాశం కల్పించడం జరిగింది. రోటరీ లాంటి సేవరంగంలో ఆర్యవైశ్య కుల సంఘాల్లో ఉన్న నేను అన్నదాన సత్ర సముదాయాలు అవకాశం వచ్చింది .ఈ రెండు సంస్థలకు భారతదేశం అంతట పెద్ద పెద్ద క్షేత్రాల్లో అన్నదాన సత్రాలు నిర్వహిస్తూ ఉంటాయి అనతికాలంలోనే ఈ సత్రాల్లో చురుగ్గా పనిచేస్తూ సంస్థల అభివృద్ధిలో పాలుపంచుకుంటూ వాసవి సత్ర సముదాయాలకు ప్రధాన కార్యదర్శి గా కాశీ అన్నపూర్ణ సంస్థలకు ఆర్బిట్రేటర్ గాను పొంగులూరి సీతమ్మ ఆర్యవైశ్య ధర్మ సత్రం డెవలప్మెంట్ అసోసియేషన్ కోశాధికారి గా పదోన్నతులు పొందడం జరిగింది. వాసవి సత్ర సముదాయాలకు శ్రీశైలం తిరుపతి తిరుమల పుట్టపర్తి వారణాసి విజయవాడ అరుణాచలం షిరిడి కర్నూలు కేంద్రంగాయాత్రికులకు వసతి అన్న ప్రసాద వితరణ చేస్తున్నారు. వాసవి సత్ర సముదాయాలు ఆధ్వర్యంలో పుట్టపర్తిలో ఒక ఇంగ్లీష్ మీడియం స్కూల్ కూడా నడుపుతున్నరూ కర్నూల్ లో కాలేజీ విద్యార్థులకు ఒక వసతి గృహాన్ని నడుపుతున్నారు. కాశీ అన్న పూర్ణ సంస్థ వారణాసి తిరుపతి షిరిడి హైదరాబాద్ హరిద్వార్ నిర్వహిస్తూ యాత్రికులకు వసతి అన్న ప్రసాద వితరణ గావిస్తున్నారు. ఈ మూడు సంస్థల్లో కూడా ఇల్లూరు లక్ష్మయ్య కీలకంగా ఉంటూ సంస్థ అభివృద్ధికి తోడ్పాటు అందిస్తున్నారు . టీజీ వెంకటేష్ గ్లోబల్ చైర్మన్ గా టంగుటూరు రామకృష్ణ ప్రెసిడెంట్గా ఉన్న ప్రపంచ ఆర్యవైశ్య మహాసభకు నేషనల్ కోఆర్డినేటర్ గా ఉండి అనేక కాన్ఫరెన్స్ లు నిర్వహించడం జరిగింది .తిరుపతిలో పంగులూరి సీతమ్మ ఆర్యవైశ్య ధర్మ సత్రం డెవలప్మెంట్ అసోసియేషన్ 1000 కోట్లకు పైగా విలువైన భూములు ఉన్న సంస్థకు టీజీ వెంకటేష్ అధ్యక్షులుగా ఇల్లూరు లక్ష్మయ్య ట్రెజరర్ పనిచేస్తున్నారు. 2017 సంవత్సరంలో శ్రీ టి జి భరత్ గారు అధ్యక్షులుగా ఆర్యవైశ్యుల హక్కుల కాపాడడానికి ఆర్యవైశ్య హక్కుల సాధన సమితిని ఏర్పాటు చేసి దానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఇల్లూర్ లక్ష్మయ్య ని నియమించారు.రిజర్వేషన్లు లేని ఆర్యవైశ్యులకు కనీసం ఒక కార్పొరేషన్ నిన్న ఏర్పాటు చేయాలని ప్రభుత్వం మీద ఒత్తిడి తెచ్చి ఆర్యవైశ్యులకు కార్పొరేషన్ ఏర్పాటు చేయడంలో టీజీ భరత్ తో పాటు ఇల్లూరు లక్ష్మయ్య ప్రధాన భూమిక వహించారు.





Printed,Published and owned by Chitta Vasavidevi Printed at Rama Offset Printers, 7th ward, Ponnuru, Guntur District-522 124 Andhra Pradesh and Published at 7th ward, Ayyappa Nagar, Ponnuru-522 124, Guntur District. Andhra Pradesh. Editor : Chitta Vasavidevi. RNI No.APTEL/2016/69464, Phone No.9346935672, kalamcounter@gmail.com